ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్, మహారాష్ట్రలలో పర్యటిస్తారు.
2. భవిష్యత్ లో 6జి నెట్‌వర్క్ ల అభివృద్ధిని తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన అంతర్జాతీయ చర్యల్లో అమెరికాతో సహ 24 దేశాల గ్రూప్ లో భారత్ కూడా భాగస్వామి అయ్యింది.
3. రాగల రెండు రోజుల్లో దేశ ఈశాన్య ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. అహ్మదాబాద్‌లో జరుగుతున్న వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్‌లో భారత పారా ఆర్చర్లు ఈరోజు నాలుగు స్వర్ణ పతకాల కోసం పోటీ పడుతారు.

---------------------------

**REV. PM GUJARAT MAHARASHTRA VISIT**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్, మహారాష్ట్రలలో పర్యటిస్తారు. గుజరాత్‌లోని వడోదర నుంచి 35 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అహ్మదాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ.. వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ WDFC మూడు ముఖ్యమైన విభాగాలను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించి దేశానికి లాంఛనంగా అంకితం చేస్తారని తెలిపారు.

**BYTE- ASHWINI VAISHNAW**

ప్రధాన మంత్రి మహారాష్ట్రలో ని ముంబైలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ GFF 2026ను ప్రారంభించి ప్రసంగిస్తారు. డిజిటల్ చెల్లింపులు, ఆర్థికంగా దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి, సామర్థ్యాన్ని ఫలితాలుగా మార్చడానికి GFF 2026 దోహదపడుతుంది. పౌరులు, సంస్థలు,

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల కోసం విశ్వసనీయమైన, ఫలితాలను సృష్టించడంలో AI, ఆర్థిక, క్వాంటం టెక్నాలజీలు, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయనే అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు.

**NSD**

**------------------------**

**INDIA - 6G NETWORK**

భవిష్యత్ లో 6జి నెట్‌వర్క్ ల అభివృద్ధిని తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన అంతర్జాతీయ చర్యల్లో అమెరికాతో సహా 24 దేశాల గ్రూప్ లో భారత్ కూడా భాగస్వామ్యం అయ్యింది. తర్వాతి తరం నెట్‌వర్క్ లు ఉమ్మడి భద్రతా ప్రయోజనాలను ప్రతిబింబించేలా, పోటీతత్వాన్ని బలపరిచేలా, నూతన ఆవిష్కరణల్లో అమెరికా, ఇతర 24 దేశాలతో కలిసి భారత్ చేరిందని అమెరికా వాణిజ్య శాఖ వెల్లడించింది. అమెరికాలోని మయామిలో జరిగిన జి20 ఇన్నోవేషన్ మినిస్టీరియల్ సదస్సు సందర్భంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద, అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్‌ను కలుసుకున్న తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ ఇద్దరు నాయకులు 6జి సాంకేతికత భవిష్యత్తు గురించి, తర్వాతి తరం టెలికమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ ల అభివృద్ధిలో అంతర్జాతీయ సహకారం ప్రాముఖ్యత గురించి చర్చించారు.

**NSD**

**------------------------**

**SITHARAMAN-PSB EMPLOYEES MEETING**

భారతీయ మజ్దూర్ సంఘ్ నేతృత్వంలోని వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగుల ప్రతినిధి బృందంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులకు ఎక్స్-గ్రేషియా, వైద్య సౌకర్యం, పీఎస్‌బీ ఉద్యోగులకు వర్తించే పనితీరు ఆధారిత ప్రోత్సాహక పథకం ప్రస్తుత రూపాన్ని పునఃపరిశీలించడం వంటి బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన పలు అంశాలను ప్రతినిధి బృందం చర్చించింది.

బ్యాంకు ఉద్యోగులు, వినియోగదారులు, బ్యాంకింగ్ రంగ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా చర్చలు, సంప్రదింపులు, పరస్పర అవగాహన ద్వారా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**LUXEMBOURG MIN-S&T VISIT**

లగ్జంబర్గ్ ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి లెక్స్ డెల్లెస్ నిన్న న్యూఢిల్లీలో కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య అంతరిక్ష రంగంలో సహకారం, కృత్రి మేధ, సైబర్ సెక్యూరిటీ, హై-పెర్మామెన్స్ కంప్యూటింగ్, భవిష్యత్ భాగస్వామ్యాలపై చర్చించారు. 2022 శాంతియుత అంతరిక్ష ఒప్పందం. ఉపగ్రహాల వాణిజ్య ప్రయోగాలు ఇరు దేశాల బంధాన్ని బలపరిచాయని లెక్స్ డెల్లెస్ పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరిలో లగ్జంబర్గ్ ప్రతినిధి బృందం భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య బాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఇరువురు నేతలు నిర్ణయించారు.

**NSD**

-------------------------

**GOYAL-MACHTECH EXPO**

భారతదేశం 'ప్రపంచ ఫార్మసీ' స్థానాన్ని బలపరుచుకుంటూ గ్లోబల్ హెల్త్‌కేర్ కేంద్రంగా ఎదగాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో 'ఫార్మా మ్యాక్ టెక్, ల్యాబ్‌సెక్స్ట ఎక్స్‌పో 2026'ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... వైద్య పరికరాలు, టెలిమెడిసిన్, ఆవిష్కరణలు, ఆత్మనిర్భరత, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెడ్‌టెక్ రంగంలో స్టార్టప్ ఇంక్యుబేషన్, పేటెంట్ చట్టాలు, మేధోసంపత్తి వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సాంకేతిక భాగస్వామ్యాలు, ఉమ్మడి వ్యాపారాల ద్వారా స్వయంసమృద్ధి సాధించి, దేశ పౌరులకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన ఆరోగ్య, వెల్నెస్ సేవలను అందించే స్థాయికి భారత్ ఎదగాలని అన్నారు.

**S/B – PIYUSH GOYAL**

**NSD**

------------------------

**EC-BYPOLL**

అస్సాంలోని నగావ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో పాటు తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో రెండేసి స్థానాలకు, పుదుచ్చేరిలో ఒక స్థానానికి శాసనసభ ఉపఎన్నికలను కూడా ప్రకటించింది. తమిళనాడులోని మదురాంతకం, ధరాపురం స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లోని రేజినగర్, నందిగ్రామ్ స్థానాలు, పుదుచ్చేరిలోని తట్టంచావడి అసెంబ్లీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయని కమిషన్ తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఉపఎన్నికల నోటిఫికేషన్ రేపు విడుదల చేస్తారు.  ఈనెల 16వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అక్టోబర్ 6న పోలింగ్ జరగనుండగా, 9న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**NSD**

------------------------

**IMD WEATHER-EVE**

రాగల రెండు రోజుల్లో దేశ ఈశాన్య ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లలో ఈరోజు ఇటువంటి వాతావరణ పరిస్థితులే నెలకొనే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తెలంగాణలో రాగల రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కేరళ, మాహేలో వేడి, ఉక్కబోత వాతావరణం ఉంటుందని కూడా వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

------------------------

**WORLD PARA ARCHERY**

అహ్మదాబాద్‌లో జరుగుతున్న వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్‌లో భారత పారా ఆర్చర్లు ఈరోజు నాలుగు స్వర్ణ పతకాల కోసం పోటీ పడనున్నారు. పారా రికర్వ్ మహిళల టీమ్ గోల్డ్ ఫైనల్‌లో భారత్ కు చెందిన భావన, పూజ, చైనాకు చెందిన లియాంగ్, చెన్ యులతో తలపడుతారు.. స్వదేశంలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవాలని భారత జోడీ లక్ష్యంగా పెట్టుకుంది. పారా రికర్వ్ పురుషుల టీమ్ గోల్డ్ ఫైనల్‌లో భారత్ కు చెందిన హర్విందర్ సింగ్, విజయ్ సుండి స్లోవేకియాకు చెందిన డేవిడ్ ఇవాన్ - డెనిస్ ఇవాన్‌లతో తలపడుతారు. పారా కాంపౌండ్ పురుషుల టీమ్ ఫైనల్‌లో కూడా భారత్ స్వర్ణం కోసం పోటి పడుతుంది. శ్యామ్ సుందర్ స్వామి - తోమన్ కుమార్, ఇరాక్‌కు చెందిన అబ్బాస్ కాధిమ్ - అన్వర్ అల్లావూద్‌లను ఎదుర్కొంటారు. మిక్స్ డ్ టీమ్ డబ్ల్యూ1 (రికర్వ్/కాంపౌండ్) గోల్డ్ ఫైనల్‌లో భారత్ కు చెందిన స్వాతి చౌదరి - ఆదిల్ మొహమ్మద్ నజీర్ అన్సారీ, చెకియాకు చెందిన సర్కా పుల్తార్ - డేవిడ్ లతో పోరాడుతారు.

**NSD**

**------------------------**

**SHIVRAJ-CIP MEETING**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ న్యూఢిల్లీలో ఇంటర్నేషనల్ పొటాటో సెంటర్ CIP డైరెక్టర్ జనరల్ డాక్టర్ సైమన్ హెక్‌తో విస్తృత చర్చలు జరిపారు. బంగాళాదుంప సాగు, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ICAR, CIP మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంపై దృష్టి కేంద్రీకరించారు.

**NSD**

**------------------------**

**SHUKLA MP-I 08.09.2026**

**REV. PM GUJARAT MAHARASHTRA VISIT**

Prime Minister Narendra Modi will visit Gujarat and Maharashtra today.

In Gujarat, Prime Minister will lay the foundation stones, inaugurate

and dedicate to the nation various development projects worth over 35 thousand crore rupees from Vadodara. Mr Modi will also dedicate to the nation three important sections of the Western Dedicated Freight Corridor (WDFC), marking completion of the project. Talking to media persons at Ahmedabad airport, Union Minister Ashwini Vaishnaw said that this mega-project has now been fully completed and will be formally dedicated to the nation by the Prime Minister.

**(BYTE- ASHWINI VAISHNAW)**

"***A major highlight of the PM's visit will be the dedication of three key sections of the Western Dedicated Freight Corridor spanning 326 route kilometers. Built at a cost exceeding ₹20,700 crore, this marks the full completion and operationalization of the Freight Corridor network. The Prime Minister will also flag off freight train services from New Sanand, New Makarpura, New Umbergaon, and New JNPT, along with a new passenger train service between Tanda Road and Vadodara, connecting remote tribal regions of Alirajpur to the national rail grid. In addition, Mr Modi will also lay the foundation stone for three railway expansion projects worth over ₹9,700 crore and three National Highway projects costing around ₹1,780 crore to ease congestion and boost connectivity across Gujarat and Madhya Pradesh. He will also launch various civic and infrastructure projects of Gujarat Government worth ₹2,600 crore, including a 110 Megawatt floating solar plant at Kadana Dam and PMAY housing units. Later, the PM will also visit Navsari to inaugurate the BJP's new AI-enabled, high-tech office in Navsari.***"

In Maharashtra, the Prime Minister will inaugurate the Global Fintech Fest (GFF) 2026 in Mumbai and address the gathering. The theme of GFF 2026 is, "Potential to Impact: Agentic AI, Tokenisation, Quantum - Trusted, Connected, Global Systems for Inclusive Finance." The GFF 2026 seeks to build on India's leadership in digital payments and financial inclusion and move from potential to impact. The discussions will focus on how AI, programmable finance, quantum technologies and other critical and emerging technologies can create trusted, inclusive and measurable outcomes for citizens, enterprises and economies globally.

Since 2020, Global Fintech Fest has emerged as a leadership platform, bringing together policymakers, regulators, central banks,

financial institutions, fintechs, technology companies, investors, academia and other global stakeholders to discuss and shape the future of finance. The seventh edition will run till 11th September 2026 in Mumbai.

**CB/ANKIT/C PRARTHNA/APARNA KHUNT/0558**

**SHUKLA MP-II 08.09.2026**

**INDIA - 6G NETWORK**

India has joined the United States and 24 other countries in an international initiative aimed at shaping the development of next-generation 6G networks. In a social media post, the US Department of Commerce said, India had joined the US and 24 other countries in an effort to ensure that next-generation networks reflect shared security interests, strengthen competitiveness and drive innovation. The announcement came after Union Minister of State for Commerce and Industry Jitin Prasada met US Commerce Secretary Howard Lutnick on the sidelines of the G20 Innovation Ministerial in Miami, United State. The two leaders discussed the future of 6G technology and the importance of international cooperation in developing next-generation telecommunications networks.

**RUPESH/ANI/NET/0601**

**SHUKLA MP-II 08.09.2026**

**WORLD PARA ARCHERY**

Indian para archers will be in the spotlight as they look to make the most of the home advantage at the World Archery Para Series in Ahmedabad, with India set to feature in four gold-medal finals today.

In the Para Recurve Women's Team Gold Final, India's Bhawna and Pooja will take on China's Liang Qiurong and Chen Yu, with the Indian duo aiming to secure the top prize on home soil. In Para Recurve Men's team gold final, India's Harvinder Singh and Vijay Sundi will go up against Slovakia's David Ivan and Denis Ivan. India will also be chasing gold in the Para Compound Men's team final, where Shyam Sunder Swami and Toman Kumar will face Iraq's Abbas Kadhim and Anwer Aldawod.

In the Mixed Team W1 (Recurve/Compound) gold final, India's Swati Chaudhary and Adil Mohamed Nazir Ansari will battle Czechia's Sarka Pultar Musilova and David Drahoninsky.

**RUPESH/NET/0540**

**SJA NP-I 07.09.2026**

**SITHARAMAN-PSB EMPLOYEES MEETING**

Union Finance Minister Nirmala Sitharaman today met with a delegation of bank employees representing different Public Sector Banks (PSBs) led by the Bharatiya Mazdoor Sangh. During the meeting, the delegation raised various issues relating to the banking sector including review of ex-gratia, medical facility for retired employees, revisiting the present structure of Performance Linked Incentive (PLI) Scheme applicable for the employees of PSBs, and other concerns related to employees.

The Finance Ministry said that in response to the concerns expressed by the employees it has decided to keep in abeyance the implementation of the PLI Scheme for Financial Year 2025-26 and take up the same during the ongoing Bipartite Settlement or Joint Note discussions. The Ministry said that the government is committed to resolve issues through dialogue, consultation and mutual understanding in the larger interest of bank employees, customers and the banking sector.

**<><>SAUMYA/ANAND/2300 HRS**

**SJA NP-I 07.09.2026**

**SHIVRAJ-CIP MEETING**

Union Minister for Agriculture and Farmers' Welfare Shivraj Singh Chouhan today held an extensive discussion with Director General of the International Potato Center (CIP), Dr Simon Heck in New Delhi. The discussions focused on improving potato seed and planting material, addressing challenges faced by farmers, and strengthening synergy between the Indian Council of Agricultural Research and CIP. In a social media post, Mr Chouhan said that there must be no duplication of work and called for clear roles to ensure better use of resources and new innovations. The Minister said the CIP centre in Agra must bring advanced global germplasm to India and help the development of potato varieties suited to the country's diverse agro-climatic conditions, providing direct benefits to potato farmers.

The meeting also focused on hybrid potato technology, biofortified and climate-resilient crops, and taking nutrient-rich orange-fleshed sweet potato to farmers and consumers as a modern superfood.

Mr Chouhan said that India's agricultural vision extends beyond South Asia and global scientific partnerships can help advance the well-being of farmers and people worldwide.

**SAUMYA/SAKLEN/2217 HRS**

**SANJIO EP-I 07.09.2026**

**IMD WEATHER-EVE**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over North Eastern parts of India during the next two days. According to IMD, similar weather conditions are also likely to prevail over Bihar, East Madhya Pradesh, East Uttar Pradesh, Odisha and West Bengal tomorrow. Meanwhile, Andaman and Nicobar Islands, Bihar, Odisha, Sub Himalayan West Bengal, Sikkim and Telangana are expected to witness thunderstorms accompanied with lightning and gusty winds during the next two days. The Weather Department has also predicted hot and humid weather over Kerala and Mahe tomorrow.

**<><>SAUMYA/VISHNU/1950**

**SANJIO EP-I 07-09-2026**

**LUXEMBOURG MIN-S&T MIN VISIT**

Luxembourg's Minister of the Economy, SME, Energy and Tourism, Lex Delles met Minister of Science and Technology Dr Jitendra Singh in New Delhi today. The Science and Technology Ministry said, during the meeting, both Ministers discussed the current status of India-Luxembourg cooperation in Space, future developments in the sector, opportunities for further institutional and commercial collaboration. Dr Singh said that the warmth and strong foundation of India-Luxembourg relations provide a favourable basis for taking cooperation into newer and deeper areas. The Minister said that Space remains an important pillar of the bilateral partnership, with India and Luxembourg already having an MoU on cooperation in the exploration and use of outer space for peaceful purposes, signed in February 2022. The partnership has also developed a commercial dimension, including communication satellite transponder leasing and the launch of two Luxembourg satellites on commercial terms onboard PSLV.

In the meeting, Mr Delles also spoke about Luxembourg’s growing engagement with India in space, satellite communications, Artificial Intelligence, cybersecurity and high-performance computing, and the

opportunities for Luxembourg companies to deepen their activities in India. He also spoke about the importance of greater interaction between the two countries' government institutions and private-sector ecosystems. The Ministry said that the leaders also discussed the proposed State Visit from Luxembourg to India in January next year as an opportunity to give greater momentum to bilateral cooperation.

Mr Delles, is currently on an official visit to India. <><><>

**NISHA/SAKLEN/1707 HRS**

**SANJIO EP-I 07.09.2026**

**EC-BYPOLL**

The Election Commission today announced by-poll to Nagaon Lok Sabha seat in Assam. It has also announced assembly bypolls for two seats each in Tamil Nadu and West Bengal and one seat in Puducherry. The Commisson said, Madurantakam and Dharapuram seats in Tamil Nadu, Rejinagar and Nandigram seats in West Bengal and Thattanchavady Assembly seat in Puducherry will go to the poll.

Notification for the for the Lok Sabha and Assembly Bypoll will be issued on Wednesday. Nominations can be filed till 16th of this month. Polling will be held 6th October and counting of votes will be take place on 9th of next month.

**<><>ANUPAM/ANAND/1751**